కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

మహబూబాబాద్ రూరల్: ప్రజల హక్కులను కాపాడే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి భూక్యా బాలునాయక్ అన్నారు. పట్టణంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను గెలిపించాలని కోరుతూ శనివారం ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో నాయకులు ప్రసాద్ నాయక్, రంజిత్, దేఓజీనాయక్, సురేష్ నాయక్, బాలాజీనాయక్ పాల్గొన్నారు. బలరాంనాయక్‌ను గెలిపించాలని కాంగ్రెస్ ఓబీసీ సెల్ స్టేట్ జాయింట్ కో ఆర్డినేటర్ పింగ్రాల రాందాసు పట్టణంలో షాపుల్లో తిరుగుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి ఆరెందుల వెంకటేశ్వర్లు, ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు శివయాదవ్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు పుణ్యపుర్తి ఐలయ్య పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే బీజేపీకి వేసినట్టేనని సీపీఐ మండల కార్యదర్శి తండ సందీప్ అన్నారు బలరాంనాయక్ గెలుపును కాంక్షిస్తూ మహబూబాబాద్ మండలంలోని ముడుపుగల్ గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. బలరాం తండా, అమనగల్ గ్రామాల్లో బలరాంనాయక్ తనయుడు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పోరిక సాయికిరణ్ ప్రచారం నిర్వహించారు. జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు బోడ రవినాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు మాలోత్ మంగిలాల్ నాయక్ గడపగడపకు ప్రచారం చేశారు. మండలంలోని రెడ్యాల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు విస్తృత ప్రచారం చేశారు.

మహబూబాబాద్ అర్బన్: బలరాంనాయక్‌ను భారీ మెజార్టీతోని గెలిపించాలని ఆయన తనయుడు సాయికిరణ్ అన్నారు. మానుకోట మున్సిపల్ పరిధిలోని జమాండ్లపల్లిలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గడిపల్లి రవి, పాపాచారి, గండు కార్తిక్‌గౌడ్, రవీంద్రచారి, నర్సయ్య, మహేందర్‌రెడ్డి, అశోక్, నవీన్, మహేష్ పాల్గొన్నారు.


మహబూబాబాద్ రూరల్: ప్రచారం చేస్తున్న భూక్యా బాలునాయక్, తదితరులు


కేసముద్రం: ప్రచారం చేస్తున్న జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, తదితరులు


మహబూబాబాద్ అర్బన్: ప్రచారంలో మాట్లాడుతున్న సాయికిరణ్

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

కురవి: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కురవి జెడ్పీటీసీ సభ్యుడు బండి వెంకటరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని సూదనపల్లి శివారు బీబీనాయక్ తండా గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బండి లక్ష్మారెడ్డి, కోటి, సుధాకర్ పాల్గొన్నారు. బలరాం నాయక్‌ను గెలిపించాలని సీపీఎం మండల నాయకుడు గంధసిరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

ఇండియా కూటమిని గెలిపించండి

నెహ్రూసెంటర్: మతోన్మాద బీజేపీ ఓడించి దేశాన్ని రక్షించుకోవాలని, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని వార్డులో సీపీఎం ఆధ్వర్యంలో విస్తృతంగా శనివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సమ్మెట రాజమౌళి, సీతారాంనాయక్, రావుల రాజు, చీపిరి యాకయ్య పాల్గొన్నారు. బలరాం నాయక్‌ను గెలిపించాలని బీసీ రాజ్యాధికార సమితి మహబూబాబాద్ పార్లమెంట కన్వీనర్ ముంజాల రాజేందర్‌గౌడ్ పిలుపునిచ్చారు.

నెల్లికుదురు: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసి తీరుతుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదవరెడ్డి, నాయకులు సత్యపాల్‌రెడ్డి, హెచ్ వెంకటేశ్వర్లు అన్నారు. బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా శనివారం వివిధ గ్రామాలల్లో మోటార్ సైకిళ్ల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదళ్ల యాదవరెడ్డి, నాయకులు సత్యపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, నాయకులు ప్రభాకర్ గౌడ్ లక్ష్మారెడ్డి, రంజిత్‌రెడ్డి, ఎల్లారెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు దేశాభివృద్ధికి మలుపు

గూడూరు: కాంగ్రెస్ పార్టీ గెలుపుతో అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రధాని కావడం ఖాయమని పార్టీ నాయకుడు మాధవపెద్ది రమేష్‌చందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం పార్టీ మండల అధ్యక్షుడు చిట్టి వెంకన్న ఆధ్వర్యంలో ద్విచక్రవాహనాలపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి ప్రదీప్‌రెడ్డి, కొమ్మాలునాయక్, చంటి స్వామి, మధుగౌడ్, మనోజ్ పాల్గొన్నారు. మండలంలోని బొల్లెపల్లిలో పీఏసీఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు రాధ ప్రచారం నిర్వహించారు.

ఎంపీగా బలరాంనాయక్‌ను గెలిపించాలి

కేసముద్రం: బలరాంనాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అమీనాపురం, కల్వల, ఉప్పరపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. అమీనాపురంలో మందుల కృష్ణమూర్తి, వేల్పుగొండ ఏలియా, సోమారపు శ్రీరాములుతోపాటు పలువురు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు గుగులోతు దస్రూనాయక్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్నయాదవ్, గంట సంజీవరెడ్డి, బండారు వెంకన్న, ఎంపీటీసీ అంబటి లక్ష్మీ పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: బలరాంనాయక్‌ను గెలిపించాలని మండలంలోని వీరారంలో ఇంటింటికి ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు కొమరయ్య, యాదగిరి, లింగయ్య, మల్సూర్ పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

నెహ్రూసెంటర్: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని భారత్‌వికాస్ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ నాగరాజు, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ కోరారు. భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఆర్టీసీ ప్రాంగణం, వివేకానంద సెంటర్‌లో ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరుతూ శనివారం ప్రచారం నిర్వహించారు. అనంతరం ఓటర్లను చైతన్య పరుస్తూ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో బండి నరేందర్‌రెడ్డి, నాగేందర్, నలసాని ప్రభాకర్‌రెడ్డి, ముదిగొండ విశ్వనాథం, ఆవుల శ్రీనివాస్, అర్జున్, సిద్దార్థ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు చైతన్య బైక్ యాత్ర



కురవి: ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆధ్వర్యంలో ఓటరు చైతన్య బైక్ యాత్ర కురవి నుంచి ఖమ్మం జిల్లా కేంద్రం శివారులోని మారెమ్మ గుడి వరకు శనివారం నిర్వహించారు. ఓటర్లను చైతన్యపరుస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపేందర్‌గౌడ్, సహజ, రణదీర్, రాకేష్, ఎల్లమ్మ, లక్ష్మయ్య, ఆశా, సురేష్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

మరిపెడ రూరల్/కురవి: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కళాశాలలో 2024–25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాల కోసం ఈనెల 31 వరకు ఆన్‌లైన్ ద్వారా విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మోడల్ స్కూల్, కళాశాల ప్రిన్సిపాల్ ఎలియట్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తమ దగ్గరలోని మీ సేవ కేంద్రంలో లేదా ఆన్‌లైన్ సెంటర్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మోడల్ కళాశాలలో మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి గ్రూప్‌లో మెరిట్, రిజర్వేషన్లను అనుసరించి సీట్లు కేటాయిస్తామని తెలిపారు. ఈనెల 31 వరకు దరఖాస్తు చేసుకోవడానికి తుది గడువుగా నిర్ణయించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

బాధితులకు రెడ్‌క్రాస్ సొసైటీ చేయూత



గార్ల: మండలంలోని మంగలితండా, పెద్దకిష్టాపురం, గోపాలపురం గ్రామాల్లో ఇటీవల వీచిన ఈదురు గాలులకు నిరుపేదల ఇళ్ల పైకప్పు రేకులు లేచిపోయాయి. శనివారం బాధితులకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మహబూబాబాద్ జిల్లా శాఖ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ నెహ్రూనాయక్‌లు టార్పాలిన్లు, రగ్గులు, దోమ తెరలను అందజేశారు.

కాంగ్రెస్‌లో చేరిక



మరిపెడ రూరల్: మరిపెడ మండం బావోజి గూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు దిగజర్ల పట్టాభి శనివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ సమక్షంలో శనివారం కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు వంటికొమ్ము యుగేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, సాయి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఎల్‌హెచ్‌పీఎస్ మద్దతు

నెహ్రూసెంటర్: పార్లమెంట్ ఎన్నికల్లో లంబాడీ హక్కుల పోరాట సంఘం (ఎల్‌హెచ్‌పీఎస్) కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తుందని సంఘం జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ శనివారం ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బలరాంనాయక్ గెలుపు తథ్యమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. లంబాడీల ఓట్లు తప్పనిసరిగా కాంగ్రెస్‌కు మాత్రమే పడతాయని పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి



డోర్నకల్: సీరోలు మండలం అందనాలపాడు గ్రామ శివారులో శనివారం ఉదయం విద్యుదాఘాతంతో ఆవు మృతి చెందింది. అందనాలపాడుకు చెందిన కుంటా ఉపేందర్‌కు చెందిన ఆవు గ్రామ శివారులోకి మేతకు వెళ్లింది. ఓ ఉడత విద్యుత్ స్తంభంపై వైర్ల మధ్య వెళ్లగా వైర్లు తెగి కింద పడ్డాయి. గడ్డి మేస్తున్న ఆవుపై పడటంతో ఆవు మృతి చెందింది. ఆవు ఖరీదు రూ.60 వేలకు పైగా ఉంటుందని బాధిత రైతు ఉపేందర్ తెలిపాడు. విద్యుత్ సిబ్బంది ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

డోర్నకల్: డోర్నకల్ శివారులో శుక్రవారం రాత్రి పేకాటాడుతున్న పది మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద రూ.6వేల నగదుతోపాటు ఆరు ద్విచక్రవాహనాలను స్వాధీనపర్చుకున్నట్లు ఎస్సై సంతోష్‌రావు శనివారం తెలిపారు.

విద్యుత్ షాక్‌తో ట్రాక్టర్ డ్రైవర్ మృతి

నెల్లికుదురు: ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని కాచికల్ శివారులోని ఇటుకల బట్టి వద్ద శనివారం చోటు చేసుకుంది. ఎస్సై క్రాంతికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా, నారాయణగూడెం మండలం, అచ్యుతాపురం గ్రామానికి చెందిన గాజింగి కాంతారావు (52) కాచికల్ గ్రామ శివారులోని చల్ల ముత్యాలుకు చెందిన ఇటుకల బట్టీలో ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఇటుకల బట్టిలో విద్యుత్ రావడంలేదని వైర్‌ను సరిచేస్తున్న క్రమంలో విద్యుత్ షాక్‌కు గురై కిందపడిపోయాడు. వెంటనే ఎంజీఎంకు తరలించారు. వైద్యుడు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించాడు. మృతుడి భార్య గాజింగి పోలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నాడు.

గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ మోసం

● మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

తొర్రూరు: ఆరు గ్యారంటీలంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను తప్పుదోవ పట్టించిందని, కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను నమ్మి మోసపోవద్దని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దయాకర్‌రావు మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో బడుగు, బలహీన వర్గాల వారికి అనేక పథకాలు అందించామని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో అధికారం చేపట్టి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ మోసపూరిత విధానాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని, రేవంత్‌రెడ్డి మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఇసుక, క్రషర్, భూదందాలకు కాంగ్రెస్ నాయకులు పాల్పడుతున్నారని, నియోజకవర్గంలో రూ.వెయ్యి కోట్ల నిధులు తీసుకొస్తే అభివృద్ధి పనులు జరుగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుందన్నారు. బయ్యారం ఫ్యాక్టరీ, వరంగల్‌లో విమానాశ్రయం ఏర్పాటు చేయడంలో బీజేపీ నిర్లక్ష్యం చేసిందని దయాకర్‌రావు విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు సుధీర్‌కుమార్, మాలోత్ కవితలను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ చిన్నఅంజయ్య, జెడ్పీటీసీ శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, కౌన్సిలర్ శ్రీనివాసరావు, సోమేశ్వర్‌రావు, కాలునాయక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


తొర్రూరు: సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

బస్సుయాత్ర అడ్డుకోవడం సరికాదు


మాట్లాడుతున్న కొత్తపల్లి రవి

నెహ్రూసెంటర్: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, గత పదేళ్లపాలన లోపాలను ఎత్తిచూపుతూ తెలంగాణ డెమోక్రటిక్ ఫోరం ఆధ్వర్యంలో జరుగుతున్న బస్సుయాత్రను అడ్డుకుంటున్న వారిపై చర్య తీసుకోవాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ కలెక్టర్ ఆకునూరి మురళీ, మాజీ జడ్జి చంద్రకుమార్, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు ఎం.అన్వేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న బస్సు యాత్రను జీర్ణించుకోలేని కొందరు యాత్రను అడ్డకోవడం పిరికిపంద చర్య భావిస్తున్నామన్నారు. దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్న బీజేపీ, ఎన్‌డీఏ కూటమిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు భాస్కర్‌రెడ్డి, పైండ్ల యాకయ్య, కట్టయ్య, మల్లేశం, కొముర‌య్య, బలరాం పాల్గొన్నారు.

ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలి


గూడూరు: సూచనలు ఇస్తున్న సీఐ బాబూరావు


బయ్యారంలో..

గూడూరు: ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలని సీఐ కోట బాబూరావు అన్నారు. మండల కేంద్రంలో శనివారం కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై విశ్వతేజ, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

బయ్యారం/గార్ల: పోలీసులు తమ బలగాలతో కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో ట్రైనీ ఎస్పీ చేతన్, గార్ల–బయ్యారం సీఐ రవికుమార్, ఎస్సైలు మౌలానా, జీవన్‌కుమార్ ఏఎస్సై రవీందర్, సిబ్బంది మంగీలాల్, తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలని తొర్రూరు డీఎస్పీ వి.సురేష్ కోరారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శనివారం డివిజన్ కేంద్రంలో పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ సంజీవ, ఎస్సైలు జగదీష్, పిల్లల రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


తొర్రూరు: పోలీసుల కవాతు

బీఆర్ఎస్ కార్యకర్తపై దాడి

చిన్నగూడూరు: మండలంలోని మన్నెగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బొమ్మకంటి నాగమల్లేష్‌పై శనివారం కాంగ్రెస్ నాయకులు దాడి చేసినట్లు స్థానిక నాయకులు తెలిపారు. గ్రామంలో ఉపాధి హామీ పనుల వద్దకు స్థానిక బీఆర్ఎస్ నాయకులు ప్రచారం కోసం వెళ్లారు. రోజు రెండు గంటలు పని చేసే వాళ్లు ఈ రోజు గంట ముందు ఎందుకు వెళ్తున్నారని ఉపాధి కూలీలను ఉద్దేశించి బీఆర్ఎస్ నాయకుల అడిగారు. ఈ క్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు మేట్ వెంకన్న జోక్యం చేసుకుని మా ఇష్టం మీరు ఎవరు మమ్మల్ని అడగడానికి అని దుర్భాషలాడుతూ బీఆర్ఎస్ కార్యకర్త నాగమల్లేశ్వర్‌పై దాడి చేసినట్లు స్థానిక కార్యకర్తలు తెలిపారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంసింగ్ ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

వాహనాల తనిఖీ

కేసముద్రం: మండల కేంద్రంలోని అంబేడ్కర్‌సెంటర్‌లో పలు వాహనాలను రూరల్ సీఐ సర్వయ్య, ఎస్సై వంశీధర్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం తనిఖీలు చేశారు.

బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

గూడూరు/కురవి: ‘తల్లులారా.. మీకూతురులా అండగా ఉంటా.. కారు గుర్తుకు ఓటేసి గెలిపించండి’ అని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత ఉపాధి కూలీలను అభ్యర్థించారు. మండలంలోని కొల్లాపురంలో శనివారం జరుగుతున్న ఉపాధి పనుల వద్ద కూలీలను ఓటేయమని కోరారు. కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ సుధాకర్‌రావు, బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, గజ్జి యాకయ్య పాల్గొన్నారు. ‘మీ ఆడ బిడ్డను ఆదరించి పార్లమెంటుకు పంపించండని, సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని మాలోత్ కవిత ఉపాధి కూలీలను అభ్యర్థించారు. కురవి మండలంలోని నల్లెల్ల గ్రామంలో ఉపాధి హామీ పనుల వద్ద ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణమూర్తి, కృష్ణ, చంద్రారెడ్డి, రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.

మళ్లీ ఆశీర్వదించండి

గార్ల: మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో తాను చేసిన అభివృద్ధిని చూసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాలోత్ కవిత కోరారు. శనివారం సీతంపేట, గార్ల పట్టణంలో ఆమె రోడ్‌షో నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, ప్రధాన కార్యదర్శి లింగాల ఉమేష్, చందర్‌రావు, రాధాకృష్ణ, మురళి, కోఆప్షన్ ఎండి ఖదీర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే ప్రజలకు మేలు

కేసముద్రం: బీఆర్ఎస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని మాలోతు కవిత అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడారు. అమీనాపురం గ్రామంలో మాజీ సర్పంచ్ పురం రాజమణిరమేష్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ వోలం చంద్రమోహన్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ మర్రి రంగారావు, నీలం దుర్గేష్, జాటోతు హరీశ్‌నాయక్, నర్సయ్య పాల్గొన్నారు.


బయ్యారం: ప్రచారంలో భాగంగా గారెలు చేస్తూ ఓటు అభ్యర్థిస్తున్న కవిత

మా అమ్మను గెలిపించండి

ఎన్నికల్లో మా అమ్మను ఎంపీగా గెలిపించాలని కోరుతూ మాలోతు కవిత కూతురు మహతి, కుమారుడు నయాన్ కలిసి మాజీ సర్పంచ్ పురం రాజమణిరమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భోజనాన్ని వడ్డిస్తూ ప్రచారం చేశారు.

బయ్యారం: ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం బయ్యారం వచ్చిన పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత బస్టాండ్ సెంటర్‌లోని ఓ గారెల బండి వద్ద జెడ్పీ చైర్‌పర్సన్ బిందుతో కలసి గారెలు వేసి ఓట్లు అభ్యర్థించారు.

కవితను గెలిపించాలి

మహబూబాబాద్ అర్బన్: మాలోత్ కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మానుకోట మున్సిపల్ పరిధిలోని ఈదులపూసపల్లి ఒకటో వార్డులో శనివారం కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సుధాగాని మురళి, నరేష్, రావుల వెంకట్‌రెడ్డి, గట్ల వెంకన్న, పల్ల వెంకట్‌రెడ్డి, దొంతు లచ్చన్న, శ్రీను, రంజిత్ పాల్గొన్నారు.

నెల్లికుదురు: బీఆర్ఎస్‌తోనే సుస్థిర పాలన అని జెడ్పీటీసీ సభ్యుడు మేకపోతుల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి అన్నారు. మాలోతు కవిత కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతు కవిత కూతురు, కుమారుడితో వివిధ గ్రామాలల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, నవీన్‌రావు, శ్రీనివాసరెడ్డి, బోజ్యా నాయక్, శ్రీను పాల్గొన్నారు.


మహబూబాబాద్ అర్బన్: ప్రచారం చేస్తున్న శంకర్‌నాయక్


నెల్లికుదురు: కవిత కూతురు మహతి, కుమారుడు నయాన్ ప్రచారం..

మరిపెడ రూరల్: బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పీఏసీఎస్ డైరెక్టర్ గుగులోతు బాలకిషన్ అన్నారు. మండలంలోని తండధర్మారంలో ఉపాధి కూలీల పని ప్రదేశానికి వెళ్లి ఎంపీగా మాలోతు కవితను గెలిపించాలని ఓటు అభ్యర్థించారు.

చిన్నగూడూరు: మండలంలోని ఉగ్గంపల్లి గ్రామ శివారు చెరువులో ఉపాధి కూలీలతో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ప్రచారం చేపట్టి మాలోత్ కవితకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

బీఆర్ఎస్ నుంచి సీపీఐలోకి..

నెహ్రూసెంటర్: జిల్లాలోని కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొమురయ్య సీపీఐలో శనివారం చేరారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథిరెడ్డి పార్టీలో చేరిన కొమురయ్యకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించాడు. అనంతరరం విజయసారథిరెడ్డి మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలకు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల పోరులో సీపీఐ పోటీ చేయనుందని తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శులు చొప్పరి శేఖర్, రాములు, నాయకులు మండల శ్రీనివాస్, వేణు, కుమార్ పాల్గొన్నారు.

పరామర్శ

గార్ల: ఇటీవల మహబూబాబాద్‌లో మాజీ సీఎం కేసీఆర్ సభకు హాజరై గార్లకు వస్తుండగా ఆటో బోల్తాపడిన ఘటనలో తీవ్రంగా గాయపడిన గాజుల మాధురిని శనివారం ఎంపీ మాలోతు కవిత పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని ఎంపీ భరోసా ఇచ్చారు. ఎంపీ వెంట మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

గెలుపు కోసం బీజేపీ బైక్ ర్యాలీ


డోర్నకల్: బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



గార్లలో..

తొర్రూరు: బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు ఆకాంక్షిస్తూ శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. గ్రోమోర్ సెంటర్ నుంచి బస్టాండ్ మీదుగా మున్సిపల్ ఆఫీస్, అంబేడ్కర్ సెంటర్ నుంచి కూరగాయల మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కార్యదర్శి కొలుపుల శంకర్, కోటేశ్వర్, రవిబాబు, యాదగిరి, పాండు, యాకయ్య, రాజేష్, శేఖర్, భరత్ పాల్గొన్నారు.

కురవి/మరిపెడ/మరిపెడ రూరల్/గార్ల: మండల కేంద్రంలో శనివారం బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు నాగరాజు నేతృత్వంలో ఎంపీ అభ్యర్థి అజ్మీరా సీతారాంనాయక్ విజయం కోసం బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొణతం పెంటయ్య, నారాయణ, బుక్క శంకర్‌రావు, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి విమల్‌జైన్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు నాగమణి, మండల అధ్యక్షుడు జంపాల శ్రీను, దేవా, బుచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్: బీజేపీ మండల, పట్టణ అధ్యక్షులు గణేష్‌నాయక్, దేవానాయక్ ఆధ్వర్యంలో శనివారం డోర్నకల్‌తో పాటు పలు గ్రామాల్లో సీతారాంనాయక్‌ను గెలిపించాలని కోరుతూ నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

బలరాంనాయక్‌కు మద్దతు



గూడూరు: అభివృద్ధి కోసమే తాము కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్‌కు మద్దతు ఇస్తున్నామని జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి. ఖాసీం, మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు ముక్కా లక్ష్మణ్‌రావు అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇప్పటి వరకు బీఆర్ఎస్ పార్టీలో కొనసాగిన తాను ఎంపీ అభ్యర్థి కవితకు మద్దతు తెలపకుండా బలరాంనాయక్‌తో గతంలో ఉన్న వ్యక్తిగత పరిచయంతో మద్దతు ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో మట్టెవాడ, శ్రీహనుమాన్‌తండా, ఊట్ల, మాజీ సర్పంచ్‌లు సంధ్యా, జ్యోతి, రాజు పాల్గొన్నారు.